

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

నిజామాబాద్
కామారెడ్డి

మంగళవారం 28 అక్టోబర్ 2025 5 పేజీలు

సూర్య 19వ వసంతంలోకి


### వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ
# సమర్ధవంతంగా నిర్వహించాలి

**- రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సూచించారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, జిల్లా పౌరసరఫరాలు, వ్యవసాయ, గ్రామీణ అభివృద్ధి, రవాణా శాఖల అధికారులతో ధాన్యం, పత్తి కొనుగోలు, అకాల వర్షాల నేపథ్యంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, తుపాను ప్రభావంతో.భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నందున వరి ధాన్యం, పత్తి కొనుగోలు ప్రక్రియకు ఎలాంటి అవాంతరాలు ఏర్పడకుండా తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో అవసరమైన టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉన్నాయని, ప్యాడి క్లీనర్లు, తేమ యంత్రాలు అవసరం మేరకు సమకూర్చాలని తెలిపారు. రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ (మిగతా 2లో)



### లక్కీడ్రా ద్వారా
# మద్యం దుకాణాల కేటాయింపు

**- కలెక్టర్ నేతృత్వంలో కొనసాగిన ప్రక్రియ**
**- పకడ్బందీ ఏర్పాట్లు చేసిన అధికారులు**
**- ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా కొనసాగిన లక్కీడ్రా**
**- భారీ పోలీసు బందోబస్తు**



**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:**

మద్యం దుకాణాల లైసెన్సుల జారీ కోసం సోమవారం నిజామాబాద్ నగర శివారులోని భారతీ గార్డెన్‌లో లాటరీ (మిగతా 2లో)



### భార్య కాపురానికి రావడం లేదని....
# ఏఆర్ కానిస్టేబుల్ ఆత్మహత్య

**- మనస్తాపం చెందిన ఏఆర్ కానిస్టేబుల్**
**- పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకుని ఆత్మహత్య**
**- మృతునికి భార్య ఇద్దరు కుమార్తెలు**

**సూర్య కామారెడ్డి టౌన్**

2లో



### కొండకేగిన లక్ష్మీనరసింహుడు....

**- శ్రీవారి బ్రహ్మోత్సవాలు ప్రారంభం**
**- 11 రోజుల పాటు నిర్వహణ**
**- రథోత్సవానికి వేలాదిగా తరలిరానున్న భక్తజనం**

**సూర్య,భీమ్‌గల్**

హరి సుందర్ నంద ముకుంద హరి నారాయణ హరి ఓం... హరి కేశవ హరి గోవింద హరి నారాయణ హరి ఓం అంటూ భక్తులు భక్తి పారవశ్యంలో మునిగి తేలారు. శ్రీ లక్ష్మీ నృసింహుని కార్తీక మాస బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం అత్యంత భక్తి శ్రద్ధలతో స్వామి ఉత్సవ విగ్రహాలను క్షేత్రానికి చేర్చారు.రంగు రంగుల పూలతో అలంకరణ చేసిన పల్లకిలో శ్రీ లక్ష్మీ నరసింహుల ఉత్సవ మూర్తులను ఉంచారు. పల్లకిని బోయలు మోస్తుండగా భక్తులు భక్తి శ్రద్ధలతో వెంట నడిచారు.జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం (మిగతా 2లో)





### పోలీస్ స్టేషన్ పక్కనే
# బంగారు దుకాణం లూటీ..

**- 11 లక్షల నగలు దొంగతనం..**

**సూర్య- నవీపేట్**

2లో






# వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలి

(మొదటి పేజి తరువాయి)

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, తుపాను తీవ్రత అధికంగా ఉన్నందున అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. తుపాను తీవ్రత తగ్గే వరకు వరి కోతలు జరపకుండా రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. ఇప్పటికే కోతలు పూర్తయిన చోట ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రైతులు నష్టపోకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని, ఎలాంటి ఇబ్బంది లేకుండా కొనుగోలు జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పత్తి కొనుగోలు కపాస్ కిసాన్ యాప్ ద్వారా చేయడం జరుగుతుందని, ఈ యాప్ లో రైతులు కూడా సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారుల సహాయంతో వివరాలు నమోదు చేసుకోవాలని తెలిపారు. వరి ధాన్యం, పత్తి రైతులు తేమ శాతం నిబంధనల ప్రకారం ఉండేలా చూసుకోవాలని, తేమ శాతాన్ని పెంచాలని కేంద్రానికి విజ్ఞప్తి చేయడం జరుగుతుందని తెలిపారు. సరిహద్దు జిల్లాల వారు అప్రమత్తంగా ఉండాలని, బయట రాష్ట్రాల నుండి వచ్చే వరి ధాన్యం, సోయాబీన్, కందులు, పెసలు అక్రమ రవాణా జరగకుండా పర్యవేక్షించాలని తెలిపారు. రాష్ట్ర పౌరసరఫరాల కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర మాట్లాడుతూ, రాష్ట్రంలో అవసరం ఉన్న అన్ని ప్రాంతాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని, వర్షాల దృష్ట్యా ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. గ్రేడ్ ఏ రకానికి క్వింటాలుకు 2 వేల 389 రూపాయలు, సాధారణ రకానికి క్వింటాలుకు 2 వేల 369 రూపాయలు మద్దతు ధర నిర్ణయించడం జరిగిందని, సన్న రకం వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాలుకు 500 రూపాయలు అదనంగా అందించడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో అవసరమైన టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని, ధాన్యం తడవకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ నిబంధనల ప్రకారం జిల్లాలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి వరి ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు చేయడం జరుగుతోందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కనీస మౌలిక వసతులు కల్పించడంతో పాటు ప్యాడి క్లీనర్లు, టార్పాలిన్లు, ఇతర సదుపాయాలు అందుబాటులో ఉంచామన్నారు. ఇప్పటికే జిల్లాలో అన్ని కొనుగోలు కేంద్రాలు ప్రారంభం అయ్యాయని, సోయాబీన్ రైతుల సౌకర్యార్థం కూడా జిల్లాలో మంగళవారం 12 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# భార్య కాపురానికి రావడం లేదని... ఏఆర్ కానిస్టేబుల్ ఆత్మహత్య

**సూర్య కామారెడ్డి టౌన్**

భార్య కాపురానికి రావడం లేదని... ఏఆర్ కానిస్టేబుల్ ఆత్మహత్య చేసుకున్న సంఘటన కామారెడ్డి పట్టణానికి కూతవేటు దూరంలో సోమవారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. మద్దికుంట గ్రామానికి చెందిన రేకులపల్లి జీవన్ రెడ్డి (37) ఏఆర్ కానిస్టేబుల్‌గా పని చేస్తున్నాడు. అయితే జీవన్ రెడ్డికి ముస్తాబాద్ మండలం మొరాయిపల్లి గ్రామానికి చెందిన చందనతో వివాహం జరిగింది. వీరికి మోక్ష, కృతిక ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. అయితే భార్యాభర్తల మధ్య గత రెండు మూడేళ్లుగా గొడవలు జరుగుతున్నాయి. ఏడాది కిత్రం చందన తన పుట్టింటికి వెళ్లిపోయింది. విడాకుల నోటీసులు రావడంతో... అప్పటినుంచి ఎన్నిసార్లు అడిగినా కాపురానికి రాలేదు. ఇటీవల విడాకుల నోటీసులు కూడా రావడంతో జీవన్ రెడ్డి తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు. సోమవారం ఉదయం 7:30 ప్రాంతంలో డ్యూటీకి వెళ్తున్నానని చెప్పి బైక్?పై ఇంట్లో నుంచి బయలుదేరాడు. ఇంట్లో నుంచి వెళ్లిన జీవన్ రెడ్డి కామారెడ్డి మండలం గర్గుల్ శివారులోని అడ్లూర్ గోదాం వద్ద ఉన్న రాధస్వామి సత్సంగ బ్యాగ్ ఆశ్రమం వెనకాల మృతదేహమై కనిపించడంతో గొర్రెల కాపరి పోలీసులకు సమాచారం అందించాడు. దాంతో కామారెడ్డి సబ్ డివిజన్ ఏఎస్పీ చైతన్య రెడ్డి, రూరల్ సీఐ రామన్ ఘటనాస్థలికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. కొద్దిసేపటి తర్వాత జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర అక్కడికి చేరుకుని మృతుడి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. ఆత్మహత్యకు గల కారణాలపై ఆరా తీశారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# పోలీస్ స్టేషన్ పక్కనే బంగారు దుకాణం లూటీ..

**సూర్య- నవీపేట్**

దొంగలు పోలీసులకు సవాలు విసురుతూ పోలీస్ స్టేషన్ పక్కనే గల బంగారు నగల దుకాణాన్ని టార్గెట్ చేశారు. నవీపేట్ పోలీస్ స్టేషన్ సమీపంలో బాసర ప్రధాన రహదారి పక్కనే వైష్ణవి సిల్వర్ మర్చంట్‌లో దొంగలు ఆదివారం అర్ధరాత్రి దాటిన తర్వాత చోరీకి పాల్పడ్డారు. ముగ్గురు దుండగులు వేట కొడవళ్లతో తలలకు టోపీ, మూతులకు మాస్కులతో పాటు నల్లని దుస్తులు ధరించి చుట్టుపక్కల ఇండ్లకు బయట నుండి గొళ్లాలు బిగించి. రహదారిపై వాహనాలు రాకపోకలు సాగిస్తున్న దర్జాగా సిల్వర్ మర్చంట్ కు వేసిన తాళాలతో పాటు షట్టర్ మధ్యలో మనిషి దూరే విధంగా విద్యుత్ కట్టర్ తో కత్తిరించి లోపలికి వెళ్లారు. సుమారు 11 లక్షల విలువ చేసే 6 కిలోల వెండి,10 గ్రాముల



బంగారు ఆభరణాలను దోచుకెళ్లారు. విద్యుత్ కట్టర్ తో తాళాలను కత్తిరిస్తున్న శబ్దానికి పక్కన అద్దెకు ఉన్న బిహారి కూలీలు నిద్ర లేచి బయటకు రాగ దొంగలు వారిని భయభ్రాంతులకు గురి చేసి ఇంట్లోకి పంపించారు. స్థానికులు సిల్వర్ మర్చంట్ యజమాని నాంపల్లి పవన్ కు తెలుపగా ఆయన దుకాణం వద్దకు వచ్చి పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న సెంట్రల్ క్రైమ్ సెల్ ఏసిపి నాగేంద్ర చారి, సిఐ సాయినాథ్, నిజామాబాద్ రూరల్ సీఐ శ్రీనివాస్, స్థానిక ఎస్సై తిరుపతి సంఘటన స్థలాన్ని పరిశీలించి దుకాణంలో ఏర్పాటు చేసిన సిసి కెమెరాలలో నిక్షిప్తమైన దృశ్యాలను సేకరించారు. వాటి ఆధారంగా బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. దొంగలు తెలివిగా తమ మొఖాలు సీసీ కెమెరాలలో కనబడకుండా పూర్తిగా ముసుకులు ధరించి. పోలీస్ స్టేషన్ కు కూత వేటు దూరంలో దొంగతనం చేయడంతో పోలీసులు కేసును సవాలుగా తీసుకున్నారు. సిఐ శ్రీనివాస్ మాట్లాడుతూ. క్లూస్ టీం ద్వారా తనిఖీలు నిర్వహించి బృందాలుగా ఏర్పడి గాలింపు చర్యలు చేపట్టామని తెలిపారు. సిసి ఫుటేజ్ ల ఆధారంగా దుండగులు మహారాష్ట్రకు చెందిన వారిగా అనుమానిస్తున్నట్లు తెలిపారు. కేసును త్వరలోనే చేదిస్తామని ఆశ భావం వ్యక్తం చేశారు.

# కల్లుగీత కార్మిక సంఘ మహాసభలను జయప్రదం చేయాలి

**సూర్య- బిక్కనూర్**

నవంబర్ 11వ తేదీన జిల్లా కేంద్రంలో నిర్వహించే కల్లుగీత కార్మిక సంఘ మహాసభలను విజయవంతం చేయాలని,కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వెంకట్ గౌడ్ పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కల్లు గీత వృత్తికి మార్కెట్ సౌకర్యం కల్పించాలని, గీతా కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. కల్లుగీత కార్మిక సంఘం ఏర్పడి 68 సంవత్సరాలు పూర్తయిందని, కార్మికుల సమస్యల పరిష్కారానికి కల్లుగీత సంఘం ఎంతో కృషి చేసిందని, కల్లుగీత కార్మికుల సమస్యలపై జిల్లా రాష్ట్ర మహాసభలలో చర్చించడం జరుగుతుందని, గీత కార్మికులు మహాసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిద్దగౌడ్,రవిందర్



గౌడ్ కనక గౌడ్, స్వామిగౌడ్,కిషన్ గౌడ్,రమేష్ గౌడ్,స్వామిగౌడ్,సిద్దగౌడ్,రామ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## లక్కీడ్రా ద్వారా మద్యం దుకాణాల కేటాయింపు

(మొదటి పేజి తరువాయి)

పద్దతిలో వైన్ షాపుల కేటాయింపునకు లక్కీ డ్రా నిర్వహించారు. కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి నేతృత్వంలో కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ఎలాంటి అవాంతరాలకు తావులేకుండా సాఫీగా ఈ ప్రక్రియ కొనసాగింది. నూతన ఎక్సయిజ్ పాలసీ నియమ, నిబంధనలను అనుసరిస్తూ ఎలాంటి లోటు పాట్లకు తావులేకుండా పక్కాగా ఏర్పాట్లు చేశారు. జిల్లాలోని 102 మద్యం షాపులకు గాను మొత్తం 2786 దరఖాస్తులు దాఖలయ్యాయి. ఒక్కో షాపు వారీగా దాఖలైన దరఖాస్తులకు సంబంధించిన వారిని ఆహ్వానిస్తూ, వారి సమక్షంలో కలెక్టర్ లక్కీ డ్రా తీస్తూ మద్యం దుకాణాల కేటాయింపును ఖరారు చేశారు. లక్కీ డ్రా కోసం వినియోగించిన టోకెన్ లను అందరికీ చూపిస్తూ, పారదర్శకంగా డ్రా నిర్వహించారు. ఎలాంటి అనుమానాలకు ఆస్కారం లేకుండా లక్కీ డ్రా ప్రక్రియ ప్రారంభం నుండి చివరి వరకు ఫొటో, వీడియో చిత్రీకరణ జరిపించారు. పెద్ద సంఖ్యలో దరఖాస్తుదారులు హాజరు కావడంతో టోకెన్ కలిగి ఉన్న వారినే లోనికి అనుమతించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా భారతీ గార్డెన్ తో పాటు పరిసర ప్రాంతాల్లోనూ కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలీస్ కమిషనర్ సాయి చైతన్య పోలీసు బందోబస్తును పర్యవేక్షించి, అధికారులకు పలు సూచనలు చేశారు. లక్కీ డ్రాలో అదృష్టం వరించి వైన్ షాపులు కేటాయించబడిన వారు నిబంధనలను అనుసరిస్తూ, లైసెన్స్ ఫీజు రూపేణా నిర్ణీత రుసుము చెల్లించేందుకు వీలుగా వేదిక వద్దనే అవసరమైన ఏర్పాట్లు కల్పించారు. ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ వి.సోమిరెడ్డి, సూపరింటెండెంట్ మల్లారెడ్డి, ఇతర అధికారుల పర్యవేక్షణలో మద్యం దుకాణాల కేటాయింపు లక్కీ డ్రా ప్రశాంతంగా కొనసాగింది.

## కొండకేగిన లక్ష్మీనరసింహుడు....

(మొదటి పేజి తరువాయి)

అయిన శ్రీమన్నింబాచల క్షేత్రం పై ఈ నెల 27 నుండి కార్తీక మాసం బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభం అయ్యాయి. ఏడాది పాటు భీమ్‌గల్ పట్టణం లోని శ్రీ లక్ష్మీ నరసింహుని అతి పురాతనమైన గ్రామాలయం లో పూజలు అందుకున్న ఉత్సవ విగ్రహాలను కార్తీక మాస బ్రహ్మోత్సవాలకు కొండకు చేరుస్తారు. అందులో భాగంగా పట్టణం లోని గ్రామాలయం లో స్వామి వారికి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఉత్సవాల ప్రారంభం సందర్భంగా సాయంత్రం 3 గంటలకు గ్రామాలయం నుండి ప్రత్యేకంగా అలంకరణ చేసిన పల్లకిలో శ్రీ లక్ష్మీ నరసింహుని ఉత్సవ విగ్రహాలను ఉంచారు. బోయలు పల్లకిని మోస్తుండగా, మేళతాళాలు, మంగళ హారతులు వెంట నడిచాయి. సుహాసినిలు నెత్తిన బోనాలు ధరించి భక్తి పారవశ్యంతో స్వామి పల్లకిని అనుసరించారు. గ్రామాలయం నుండి మొదలుకొని నందిగల్లీ మీదుగా పురాణిపేట్ నుండి స్వామి వారి పల్లకిని తీసుకెళ్లారు.దారి పొడవునా పల్లకిలో కొలువైన శ్రీ లక్ష్మీ నరసింహులను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. గోవిందా నామ స్మరణతో దారులు మార్మోగాయి. రాత్రి కొండకు చేరుకున్న స్వామి వారికి శ్రీ కీర్తివర్ధనం ప్రమాణం అనుసరించి పూజలు చేయగా శ్రీమన్నారాయణుని పరమ అర్చవధార వైభవాన్ని చాటి చెప్పే పంచారాత్రగాన్ని అనుసరించి ఉత్సవాలు ప్రారంభించారు. కొండకేగిన శ్రీ లక్ష్మీ నరసింహుని కార్యక్రమానికి పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చారు.

## డ్రా ఆఫ్ లాట్ ప్రక్రియ విజయవంతం

**సూర్య కామారెడ్డి ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా పరిధిలో మద్యం షాపుల కేటాయింపులో భాగంగా సోమవారం కామారెడ్డి పట్టణంలోని రేణుకా దేవి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన మద్యం పాలసీ 2025-27 సంవత్సరాలకు సంబందించి లాటరీ పద్ధతిలో మద్యం దుకాణాల కేటాయింపు సోమవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వా న్ ఆధ్వర్యంలో లక్కీ డిప్ పద్ధతిలో షాపుల కేటాయింపు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్, అధికారులు, టెండర్ దాఖలు దారులు పాల్గొన్నారు. లక్కీ డ్రా కోసం ఎక్సైజ్ శాఖ అన్ని ఏర్పాట్లు చేయడం జరిగింది. కొత్త మద్యం దుకాణాలు డిసెంబర్ 1 , 2025 నుండి నవంబర్ 30 , 2027 వరకు కాల పరిమితి కలిగి ఉంది.



# నూతన ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రారంభం

**- ఎన్నో ఏళ్ల కల నెరవేరిన వేళ - స్థానిక ప్రజల హర్షం**

**సూర్య మాక్లూర్**

మండల కేంద్రంలో మాక్లూర్ ప్రజలు ఎదురు చూస్తున్న ఎన్నో ఏళ్ల కల ఎట్టకేలకు నెరవేరింది. శిథిలావస్థలో ఉన్న పాఠశాల భవన స్థలంలో కొత్త భవనం ప్రారంభించుకోవడంతో స్థానికుల ఆనందానికి అవధుల్లేవు. సోమవారం స్థానిక ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి,మాజీ స్పీకర్ (ప్రస్తుత ఎమ్మెల్యే) పోచారం శ్రీనివాస్ రెడ్డి,రాజ్యసభ సభ్యుడు కేతిరెడ్డి సురేష్ రెడ్డిలతో కలిసి ఈ అత్యాధునిక హంగులతో నిర్మించిన పాఠశాల భవనాన్ని ప్రారంభించారు.ముందుగా మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా మాట్లాడుతూ.. తాను పుట్టిన గ్రామానికి ఏదో చేయాలనే తపన ఎంతో దృఢంగా ఉందని గణేష గుప్తా అన్నారు.ఈ క్రమంలో గ్రామస్తుల సహకారం మరువలేనిదని కొనియాడారు. 2022 సంవత్సరంలో 5.70 కోట్ల రూపాయలు మంజూరు చేసినట్లు చెప్పారు.పేద విద్యార్థులకు ఉపయోగపడేలా అన్ని సౌకర్యాలు ఈ పాఠశాలలో ఉన్నట్లు చెప్పారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో వసతుల కల్పన అత్యవసరమని అన్నారు.ప్రస్తుత మాక్లూర్ ప్రభుత్వ పాఠశాల నిర్మాణంలో సహకారం అందించిన బిఆర్ఎస్ ఎన్ఆర్ఐ మహేష్



బిగాల,మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తాను అభినందించారు.గుడి,బడి కట్టాలనే ఆలోచన పూర్వజన్మ సుకృతం అన్నారు.పాఠశాల కట్టడంతోనే అయిపోలేదునీ ఉపాధ్యాయులు విద్యార్థులను వజ్రాలుగా తీర్చిదిద్దినప్పుడే గురువులకు గౌరవం,పాఠశాలకు గౌరవం అన్నారు.హిందూ,ముస్లిం అనే తేడా లేకుండా ప్రజలంతా ఐకమత్యంగా ఉండాలన్నారు. రాజ్యసభ సభ్యుడు కేతిరెడ్డి సురేష్ రెడ్డి మాట్లాడుతూ మాజీ మంత్రి కేటీఆర్ పిలుపు మేరకు ఇంత చక్కటి మహోన్నత కార్యక్రమాన్ని చేపట్టిన మహేష్,గణేష్ బిగాలలను కొనియాడారు.జన్మభూమికి సేవ చేయాలన్న కోరిక ఎంతో గొప్పదన్నారు.అప్పటి చిన్న పాఠశాలలో చదివిన వారు ఇంత గొప్ప పాఠశాల భవన నిర్మాణాన్ని చేపట్టినట్లు విద్యాబుద్ధులు నేర్పిన అప్పటి గురువులకు వందనాలు తెలిపారు.వారి కుటుంబ సభ్యులను కొనియాడారు. మాజీ స్పీకర్ సలహాదారు మాట్లాడుతూ. .సమాజానికి అతి ముఖ్యమైన అంశం అతి ముఖ్యమైన అంశం బడి,బిగాల కుటుంబం దాన,ధర్మ కుటుంబం అని కొనియాడారు.పుట్టిన గ్రామానికి ఇలాంటి సేవలు చేయడం గొప్ప విషయం అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు నిర్మిస్తున్నారు.ఆర్మూర్ నియోజకవర్గనికి పాఠశాల సంక్షన్ అయిందన్నారు.భవిష్యత్ తరాలు బాగుండాలంటే ప్రతి విద్యార్థి చదువుకోవాలన్నారు.అనంతరం ఎన్ఆర్ఐ మహేష్ బిగాల తన తండ్రి అందించిన విధంగానే విద్యార్థులకు స్కాలర్షిప్ పంపిణీ చేశారు.ఈ మహోత్తర కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్,జిల్లా విద్యాధికారి అశోక్,మాజీ మేయర్ నీతుకిరణ్,మండల విద్యాధికారి సత్యనారాయణ,తహసీల్దార్ ఆకుల శేఖర్,ఎంపీడీవో బ్రహ్మానందం,గ్రామ పెద్దలు, యువకులు,అన్ని పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## 30న అయ్యప్ప అన్న ప్రసాద సేవా సమితి సమావేశం

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రంలోని స్థానిక అయ్యప్ప అన్న ప్రసాద సేవ సమితి సమావేశం ఈనెల 30వ తేదీన ఏర్పాటు చేస్తున్నట్లు అయ్యప్ప సేవా సమితి అధ్యక్షులు వెంకట సుబ్బారావు తెలిపారు. సోమవారం అయ్యప్ప ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అయ్యప్ప అన్న ప్రసాద సేవా సమితి ద్వారా పలువురు భక్తులు తీసుకున్న డబ్బులు చెల్లించాలని సూచించారు. ఉదయం 10 గంటలకు జరిగే సమావేశానికి సేవాసమితి సభ్యులు సకాలంలో హాజరుకావాలని ఆయన కోరారు. వచ్చేటప్పుడు డబ్బులు తీసుకుని రావాలని చెప్పారు. కార్యక్రమంలో సేవాసమితి ఉపాధ్యక్షులు శ్రీనివాసరెడ్డి కోశాధికారి ఆనంద్ కుమార్ ఉన్నారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో కుంకుమార్చనలు

**–పెద్దసంఖ్యలో హాజరైన మహిళలు**

**సూర్యఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో శ్రీ రేణుక ఎల్లమ్మ జమదగ్ని చింతల పోచమ్మ ప్రతిష్టాపన కళ్యాణ మహోత్సవంలో భాగంగా ఇవాళ ఉదయం కుంకు మార్చన నిర్వహించగా మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై కుంకుమార్చన కార్యక్రమంలో పాల్గొన్నారు.శ్రీ మాత్రే నమహః అంటూ భక్తిశ్రద్ధలతో అమ్మ వారికి పూజలు నిర్వహించారు. ఇవాళ సాయంత్రం ఆలయంలో పుట్ట ధ్వని, గంగా బోనం, గుడి మహిళలు తదితర కార్యక్రమాలు నిర్వహిం చారని వేద పండితులు తెలిపారు. కార్యక్రమంలో గౌడ సంఘం కులస్తులు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## రేణుక ఎల్లమ్మ , ఆలయం, లో మహోత్సవంలో, ప్రత్యేక పూజలు

**- ఆలయ నిర్మాణ కర్త ప్రశాంత గౌడ్ ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రజిత వెంకట్రామిరెడ్డికి సన్మానం**

**సూర్యఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి పట్టణంలో నూతనంగా నిర్మించిన శ్రీ రేణుక ఎల్లమ్మ జమదగ్ని పోచమ్మ ఆలయ మహోత్సవ కార్యక్ర మంలో భాగంగా మూడవరోజు ప్రత్యేక పూజలో పాల్గొన్న ఎల్లారెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట రామిరెడ్డి ని, ఆలయ నిర్మాణ కర్త గౌడ సంఘం అధ్యక్షులు, ఎల్లారెడ్డి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మతమాల ప్రశాంత్ గౌడ్ పలు వురు గౌడ సభ్యులు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దంపతులు ఇరు వురిని ఘనంగా సత్కరించారు. అనంతరం మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ, ఎల్లారెడ్డి పట్టణంలో ఎన్నో ఏళ్ల నుండి గౌడ సంఘం కులస్తులు అధ్యక్షులు మతమాల ప్రశాంత్ గౌడ్, ఆలయ నిర్మాణా నికి తన వంతు కృషి చేశారని, ఇంత పెద్ద ఎత్తున ఆల యం నిర్మాణం చేపట్టడం ఎంతో గర్వంగా ఉందని మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకటరామిరెడ్డి కొనియాడారు. ఈ కార్యక్ర మంలో ఎల్లారెడ్డి వ్యవ సాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాగం శంకరయ్య ఎల్లారెడ్డి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఉపాధ్యక్షులు మతమాల ప్రశాంత్ గౌడ్, కిరణ్ గౌడ్, ప్రతాప్ గౌడ్ రాజా గౌడ్ సంతోష్ గౌడ్ పాల్గొన్నారు.

## ప్రింట్ మీడియా బాన్సువాడ అధ్యక్షునిగా మారుశెట్టి హన్మండ్లు

**సూర్య బాన్సువాడ రూరల్.**



బాన్సువాడ ప్రింట్ మీడియా అధ్యక్షులుగా సోమవా రం మారుశెట్టి హన్మాండ్లు ను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. బాన్సువాడ పట్టణంలోని గెస్ట్ హౌస్ లో జర్నలిస్టులు సమావేశాన్ని ఏర్పాటు చేసి ప్రింట్ మీడియా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా అధ్యక్షులుగా మారుశెట్టి హన్మండ్లు కార్యదర్శిగా యూనుస్ ఉపాధ్యక్షులుగా గుండోబా శ్రీనివాస్ కోశాధికారిగా రవికుమార్ లతోపాటు సభ్యులుగా గిరిధర్, రాజేశ్వర్ రెడ్డి బర్ల సుధాకర్, శ్రీకాంత్ రెడ్డి వై.వి ప్రసాద్ మోయిన్ పాల్గుణ,ప్రచేతన్,లు ఉన్నారు.ఈ సందర్భంగా మారుశెట్టి హన్మండ్లు మాట్లాడుతూ...తనపై నమ్మకం ఉంచి ప్రింట్ మీడియా అధ్యక్షుడుగా ఎన్నుకునందుకు ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు పాల్గొన్నారు.

## అటవీ ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- ఎఫ్ డీ వో పీవీ రామకృష్ణ**

**- లొంకలపల్లి గ్రామ శివారులో చిరుత సంచరించిన ప్రాంతాన్ని పరిశీలించిన అధికారి**

**సూర్య నాగిరెడ్డిపేట్**




ఫారెస్ట్ రేంజ్ పరిధిలోని అటవీ ప్రాంతాల ప్రజలు చిరుత పులి సంచారం పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా డివిజనల్ అటవీ శాఖ అధికారి పివి రామకృష్ణ అన్నారు. లింగంపేట్ మండలం లోని లొంకలపల్లి గ్రామ శివారులో శుక్రవారం సాయంత్రం గ్రామస్తులకు చిరుతపులి కనిపించడంతో నాగిరెడ్డిపేట మండల అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. మండల అటవీ శాఖ అధికారులు జిల్లా శాఖ ఉన్నత అధికారులకు సమాచారం ఇవ్వడంతో సోమవారం లంకలపల్లి గ్రామ శివారులో చిరుత సంచరించిన ప్రాంతాన్ని జిల్లా డివిజనల్ అటవీ శాఖ అధికారి పివి.రామకృష్ణ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎఫ్డిఓ రామ కృష్ణ మాట్లాడుతూ చిరుత పులి సంచరించే ప్రాంతాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నిగా చేపట్టడం జరుగుతుందన్నారు. వారం రోజుల్లో చిరుత పులి జాడను కనుగొని, గ్రామాల వైపు చిరుతలు రాకుండా చర్యలు చేపడతామన్నారు. నాగిరెడ్డిపేట, ధర్మారెడ్డి, బొల్లారం, ఇతర తండాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం మండలంలోని మాల్ తుమ్మెద వితనోత్పత్తి క్షేత్రంలో ఏర్పాటు చేసిన నర్సరీని పరిశీలించారు. మండల కేంద్రంలోని కార్యాలయానికి వచ్చి కార్యాలయంలోని రిజిస్టర్లను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రవికుమార్, బీట్ ఆఫీసర్లు నవీన్, రమేష్, సమ్రీన్ సిబ్బంది ఉన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**సూర్య వేల్పూర్**



గత వారం రోజుల క్రితం వేల్పూర్ కేంద్రానికి చెందిన అశోక్ అనే వ్యక్తి బ్రెయిన్ స్ట్రోక్ తో నిజాంబాద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించిన విషయం తెలుసుకున్న మాల్ట వేల్పూర్ అసోసియేషన్ సభ్యులు ఆ కుటుంబాన్ని పరామర్శించి 1,02,500 రూపాయలు అశోక్ కుటుంబానికి అందజేశారు. పేదరికంతో బాధపడుతున్న అశోక్ కుటుంబానికి అండగా ఉండడానికి ముందుకు వచ్చిన మాల్టా సభ్యులకు వారి కుటుంబం తరపున ధన్యవాదాలు తెలియజేశారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను స్పీడ్ అప్ చేయాలి

**-ఎంపీఓ మలహరి**

**సూర్యలింగంపేట్**



ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను స్పీడ్ అప్ చేయాలని లబ్ధిదారులకు ఎంపీఓ మలహరి సూచించారు. ఆయన సోమవారం లింగంపేట్ మండలంలోని భవాని పేట్, కొండా పూర్, కంచుమల్, గ్రామల్లో హౌసింగ్ ఏఈ సృజన్ కుమార్, ఇందిరమ్మ కమిటీ సభ్యులతో గ్రామసభ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీఓ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులకు ఇండ్లు కట్టుకునేలా ప్రోత్సహించాలని ఇందిరమ్మ కమిటీ సభ్యులకు తెలిపారు. బిస్మేట్,రూఫ్ లెవెల్ వచ్చిన ఇండ్లకు డబ్బులు వేసేందుకు మెజర్మెంట్ తీసుకున్నామన్నారు .ఇందిరమ్మ లబ్ధిదారు లకు త్వరలో డబ్బులు పడను న్నాయని పేర్కొన్నారు. ఇండ్లు మంజూరై కట్టుకొని లబ్ధిదారులకు అవగా హన కల్పించడంతో ఇల్లు కట్టుకోవడానికి ముగ్గురు లబ్ధిదారులు ముందుకు వచ్చారన్నారు. ఒక లబ్ధిదారునికి మార్కౌ ట్ ఇచ్చామన్నారు.వీరి వెంట ఇందిరమ్మ కమిటీ సభ్యులు,పంచాయతీ కార్యదర్శులు,ఇందిరమ్మ లబ్ధిదారులు,ఉన్నారు.

## మంజీరా నీటిలో పడి యువకుడు మృతి

**సూర్య నిజాంసాగర్**



నిజాంసాగర్ మండల కేంద్రానికి సమీపంలోని పెద్ద పూల్ బ్రిడ్జి వద్ద మంజీరా నీటిలో ఆర్. రవి అనే యువకుడి మృతదేహం తేలింది. మంజీరా నీటిలో మృత దేహం తేలిందని విషయం తెలుసుకున్న నిజాంసాగర్ ఎస్సై శివకు మార్ సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని ఒడ్డుకు చేర్పించి మృత దేహాన్ని పరిశీలించారు. ఎస్సై శివకుమార్ తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి మృతుడు మండల కేంద్రంలోని బంజపల్లి గ్రామానికి చెందిన ఆర్.రవి(36) గా గుర్తించడం జరిగింది అన్నారు. ఫిర్యాదును స్వీకరించాక పూర్తి వివరాలను వెల్లడించడం జరుగుతుందన్నారు.

# కుల బహిష్కరణ పై కలెక్టర్ కి ఫిర్యాదు

**సూర్య వేల్పూర్**

వేల్పూర్ మండలం కోమన్ పల్లి గ్రామానికి చెందిన దళిత మాల సంఘాన్ని గ్రామ అభివృద్ధి కమిటీ నుండి బహిష్కరణ చేసినందున దళిత సంఘాలు జిల్లా కలెక్టర్ కు గ్రామ అభివృద్ధి కమిటీపై ఫిర్యాదు చేశారు. కోమన్ పల్లి గ్రామానికి చెందిన ఎస్సీ మాల దళిత వర్గానికి చెందిన కొంతమంది ఒక ఉన్నత వర్గానికి చెందిన వ్యక్తి దగ్గర 20 సంవత్సరాల క్రితం భూమి కొనుగోలు చేసుకుని అట్టి స్థలంలో గృహాలను నిర్మాణం చేసుకుంటునమన్నారు. ఈ భూమి 63వ జాతీయ రహదారి నుండి కోమన్ పెల్లి మీదుగా వేల్పూర్ వెళ్ళు ఆర్ అండ్ బి ఆనుకొని 33 ఫీట్లు భూమి వదిలి ఉన్నదని కానీ గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు దళితులపై కుట్రపన్ని వేల్పూర్ మండల సర్వేయార్ తీసుకువచ్చి తప్పుడు సర్వే 33 ఫీట్లు కాకుండా16 పిట్లు ఉందని తప్పుడు కొలత చేయించారు. దానివల్ల మాల సంఘం సభ్యులు కొందరు వారి నివాస గృహాల దగ్గర ప్రభుత్వ భూమిలోకి జరిగినారని తప్పుడు ఆరోపణలు చేస్తూ మాల సంఘానికి చెందిన ఆరుగురు వ్యక్తులకు ఒక్కొక్కరికి లక్షన్నర రూపాయలు జరిమానా విధించినట్లుగా ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయంపై తప్పుడు సర్వే జరిగిందని దీనిని ఖండించిన దళిత సంఘం పైన కక్ష కట్టి 33 ఫీట్లు కొలవకుండా 16 ఫీట్లు మాత్రమే అని చెబుతూ ఈనెల 25 లోపల జరిమానా చెల్లించాలని హుకుం జారీ చేశారు. 25వ తేదీన గ్రామ అభివృద్ధి కమిటీ సమావేశంలో మేము చెల్లించమని తెలిపినాము .వెంటనే మా సంఘాన్ని గ్రామాభివృద్ధి కమిటీ నుండి బహిష్కరణ చేసి అదనంగా మరో రెండున్నర లక్షలు అనగా మొత్తం 12 లక్షల రూపాయలు కట్టాలని ఒత్తిడి పెంచి మొత్తం రూపాయలు కట్టినప్పుడే గ్రామాభివృద్ధి కమిటీ సమావేశానికి రావాలని గ్రామ సమావేశాలకు దూరంగా ఉండాలని వెలివేశారు అని అన్నారు .దీంతో దళితులమైన మేము ఇప్పటికీ ఈ వివక్షను అనుభవిస్తూ మానసిక వేదనకు గురయ్యామని దళితులమైన మా భూమిని లాక్కొని ప్రభుత్వ భూమిని కలిపి 84 ప్లాట్లు చేసి ఒక మైనార్టీ వర్గానికి చెందిన వ్యక్తిని బినామిగా ఉంచి గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు ఒక్కొక్కరి దగ్గర ఎనిమిది వేల రూపాయలు సుమారు 7 లక్షల రూపాయలు వసూలు చేశారని ఆరోపించారు. కావున ఇట్టి విషయాలన్నింటినీ సమగ్ర విచారణ జరిపించి గ్రామాభివృద్ధి కమిటీ నుండి బహిష్కరణ చేసిన కోమన్ పల్లి గ్రామ అభివృద్ధి కమిటీపై చర్యలు తీసుకొని తిరిగి మా దళిత మాల సంఘాన్ని గ్రామాభివృద్ధి కమిటీ లోనికి తీసుకొని విధంగా చర్యలు తీసుకోవాలని అలాగే తప్పుడు సర్వే రిపోర్ట్ ఇచ్చి ఈ గందరగోళాని కారణమైన వేల్పూర్ రెవెన్యూ సర్వేయర్ పై చర్యలు తీసుకోవాలని ఆ లేఖలో పేర్కొన్నారు. అయితే గ్రామాభివృద్ధి కమిటీ ఆగడాలు ఇంతవరకు నివారించే చర్యలు అధికారులు చేయకపోవడం చిన్నతరగతి ప్రజలు అగ్రవర్ణాల చేతిలో నలిగిపోతున్నారని దీనివల్ల మేము మానసిక వేదన గురవుతున్నామని తమ గోడును వెల్లబోసుకుంటున్నామని పేర్కొన్నారు. కోమన్ పల్లి గ్రామం మరో తాళ్లరాంపూర్ కానున్నదని వారి అభిప్రాయాన్ని వెలిబుచ్చారు.

## శంభుని గుడిలో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే

**సూర్య ఇందూర్**



పవిత్రమైన కార్తీక సోమవారం సందర్భంగా ఇందూరు నగరంలోని ప్రాచీన శంభుని గుడిలో ఘనంగా నిర్వహించిన ప్రత్యేక పూజా–అభిషేక కార్యక్రమంలోఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్య నారాయణ పాల్గొని ఆ పరమశివుని ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంలో ఎమ్మెల్యే మాట్లాడుతూకార్తీక మాసం మన ఆధ్యాత్మికత, సేవ, సత్సంకల్పాల ప్రతీక. ఈ పవిత్ర మాసంలో చేసే ప్రతి పూజ, దీపారాధన మన మనసును శాంతింపజేసి సమాజంలో సానుకూల మార్పుకు దారి తీస్తుంది. శంభుని గుడి మన ఇందూరుకు ఆధ్యాత్మిక కేంద్రం. ఈ ఆలయ అభివృద్ధి, భక్తుల సౌకర్యాల విస్తరణ, పరిసరాల అభివృద్ధి కోసం నేను ఎల్లప్పుడూ పూర్తి స్థాయిలో సహకారం అందిస్తాను. ఎమ్మెల్యే ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులతో చర్చించి, ఆలయ అభివృద్ధి కార్యక్రమాలకు అవసరమైన సూచనలు ఇచ్చారు. ఆధ్యాత్మిక కేంద్రాల అభివృద్ధి ద్వారా మన యువతలో సానుకూల ఆలోచనలు పెంపొందుతాయి. ప్రజల సహకారంతో మనం ఇందూరును ఆధ్యాత్మికంగా, సామాజికంగా అభివృద్ధి నగరంగా తీర్చిదిద్దాలి,అని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు, భక్తులు, ప్రజాప్రతినిధులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతులు ధాన్యాన్ని సొసైటీ కొనుగోలు కేంద్రానికి తరలించాలి

**- సొసైటీ చైర్మన్ ఏ గుల నర్సింలు**

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డిప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లో సోమవారం పి.పి.సి మీసంపల్లి కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ చైర్మన్ ఎగుల నర్సింలు సందర్శించారు, అక్కడి మరి ధాన్య రైతులతో మాట్లాడారు ఆయన రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ఆరబెట్టిన ధాన్యాన్ని ప్రభుత్వం కల్పించిన మద్దతు ధర ఏ గ్రేడ్ 2389 బి గ్రేడ్ కు 2,369 రూ క్వింటాల్ కి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందనీ తెలిపారు అలాగే సన్న రకం వడ్లకి 500 రూపాయల బోనస్ ప్రకటించిందని, కావున వరి ధాన్యం పండించిన ప్రతి ఒక్క రైతు తమ ధాన్యాన్ని సొసైటీ ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వద్దనే అమ్ముకోవాల్సిందిగా కోరారు దళారుల చేతిలో మోసపోకుండా ఉండాలని అక్కడ రైతులను తగు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు సెంటర్ ఇంచార్జ్ ఉన్నారు.

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు

## మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్

**సూర్య నిజాంసాగర్**



ఇండ్లు లేని అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని నిజాంసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్ అన్నారు. సోమవారం సుల్తాన్ నగర్ గ్రామంలో పర్వయ్య అనే లబ్ధిదారుడు నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో ఇండ్లు లేని పేదవారికి ఇండ్లు ఇవ్వాలనే మంచి లక్ష్యంతో ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభించింది అన్నారు. అర్హత ఉండి ఇండ్లు మంజూరు కానీ వారు అధైర్య పడవద్దని అందరికీ ఇందిరమ్మ ఇళ్లను ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇండ్లు మంజూరు అయిన లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతంగా చేసి త్వరగా పూర్తి చేసుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పేదలందరికీ సంక్షేమ ఫలాలు అందుతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు గ్రామ కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

**సూర్య కమ్మర్ పల్లి**



గ్రామంలో ప్రతి పశువుకు తప్పకుండా టీకాలు వేయించాలని సోమవారం పశు వైద్యాధికారి డాక్టర్ వసంత్ కుమార్ అన్నారు. మండలంలోని హసకొత్తూర్ గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణకి టీకాలు వేయడం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి పశువుకు ఆరు నెలలకు ఒకసారి గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించుకోవాలని సూచించారు. పశువు వ్యాధి బారిన పడటం వల్ల నోటిలో పుండ్లు, చొంగ కారడం, కాళ్ల డిక్కలలో పగుళ్లు ఏర్పడి నడవలేకపోవడం, పాల ఉత్పత్తి తగ్గిపోవడం, పశువులకు అబార్షన్ అవడం వంటి లక్షణాలు ఏర్పడతాయని తెలిపారు.కావున రైతులు ముందు జాగ్రత్త కొరకు పశువులకు తప్పకుండా గాలికుంటు నివారణ టీకాలు వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది సత్యం, మరియు స్పరుణ్ ఆదర్శ సంఘ అధ్యక్షుడు పెద్ది మహిపాల్,ఉపాధ్యక్షుడు మేకల క్రాంతి, సభ్యులు శ్రీనివాస్, మనోజ్, నరేందర్, అరుణ్, లింబద్రి తదితరులు పాల్గొన్నారు.

## అందరికీ అందుబాటులోకి నూతన భవనంలో ప్రారంభమైన రిజిస్ట్రేషన్లు

**-ఆనందం వ్యక్తం చేసిన వ్యాపారులు**

**సూర్య కామారెడ్డి టౌన్**



సోమవారం రోజున నూతన భవనం సబ్ రిజిస్టర్ కార్యాలయం డాక్యుమెంట్స్ రిజిస్ట్రేషన్తో ప్రజల్లో వ్యాపారుల్లో కొనుగోలుదారుల్లో , అమ్మకం దారులు, కొనుగోలుదారులు ఎంతో ఆనందం వ్యక్తం చేశారు ఈరోజునుండి అందరికీ సౌకర్యవంతంగా ఎలాంటి ఇబ్బంది లేకుండా రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగిందని సబ్ రిజిస్టర్ కృష్ణయ్య స్థిరాస్తి వ్యాపారులకు తెలియజేశారు , అదేవిధంగా మధ్యవర్తుల మాటలు నమ్మి మోసపోవద్దని ఏదైనా సమస్య ఉంటే నా దగ్గరికి వచ్చి అడగొచ్చు అని ఈ సందర్భంగా తెలియజేశారు.

## హైదరాబాద్ తరలి వెళ్లిన బిఆర్ఎస్ మైనారిటీ నాయకులు

**సూర్య నిజాంసాగర్**



జుక్కల్ నియోజకవర్గం లోని అన్ని మండలాల బిఆర్ఎస్ పార్టీ ముస్లిం మైనారిటీ నాయకులు సోమవారం హైదరాబాద్ తరలి వెళ్లారు.

హైదరాబాద్ లో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు అధ్యక్షతన జరిగే మైనారిటీ సోదరుల సమావేశానికి వెళుతున్నట్లు గున్కుల్ సొసైటీ చైర్మన్ వాజిద్ అలీ తెలిపారు. జుక్కల్ మాజీ శాసనసభ్యులు హన్మంత్ షిండే, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ దఫేదర్ రాజు ల ఆదేశాల మేరకు హైదరాబాద్ వెళుతున్నట్లు ఆయన తెలిపారు.

## ప్రజావాణి లో 106 దరఖాస్తులు

**- కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

**సూర్య కామారెడ్డి ప్రతినిధి**

ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ మండలాల నుండి వచ్చిన దరఖాస్తుదారుల నుండి అర్జీలను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వా న్ స్వీకరించారు. సంబంధిత అధికారులకు దరఖాస్తులు ఇస్తూ అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి ఆయా శాఖలకు సంబంధించిన 106 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## 30న అయ్యప్ప అన్న ప్రసాద సేవా సమితి సమావేశం

**సూర్య- బిక్కనూర్**

మండల కేంద్రంలోని స్థానిక అయ్యప్ప అన్న ప్రసాద సేవ సమితి సమావేశం ఈనెల 30వ తేదీన ఏర్పాటు చేస్తున్నట్లు అయ్య ప్ప సేవా సమితి అధ్యక్షులు వెంక ట సుబ్బారావు తెలిపారు. సోమ వారం అయ్యప్ప ఆలయ ప్రాంగ ణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అయ్యప్ప అన్న ప్రసాద సేవా సమితి ద్వారా పలువురు భక్తులు తీసుకున్న డబ్బులు చెల్లించాలని సూచించారు. ఉదయం 10 గంటలకు జరిగే సమావేశానికి సేవాసమితి సభ్యులు సకాలంలో హాజరుకావాలని ఆయన కోరారు. వచ్చేట ప్పుడు డబ్బులు తీసుకుని రావాలని చెప్పారు. కార్యక్రమంలో సేవాసమితి ఉపాధ్యక్షులు శ్రీనివాసరెడ్డి కోశాధికారి ఆనంద్ కుమార్ ఉన్నారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో కుంకుమార్చనలు

**–పెద్దసంఖ్యలో హాజరైన మహిళలు**

**సూర్యఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో శ్రీ రేణుక ఎల్లమ్మ జమదగ్ని చింతల పోచమ్మ ప్రతిష్టాపన కళ్యాణ మహోత్సవంలో భాగంగా ఇవాళ ఉదయం కుంకుమార్చన నిర్వహించగా మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై కుంకుమార్చన కార్యక్రమంలో పాల్గొన్నారు.శ్రీ మాత్రే నమహః అంటూ భక్తిశ్రద్ధలతో అమ్మ వారికి పూజలు నిర్వహించారు. ఇవాళ సాయంత్రం ఆలయంలో పుట్ట ధ్వని, గంగా బోనం, గుడి మహిళలు తదితర కార్యక్రమాలు నిర్వహించారని వేద పండితులు తెలిపారు. కార్యక్రమంలో గౌడ సంఘం కులస్తులు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# తుపాను ప్రభావంతో రైతులు నష్టపోకుండా చూడాలి

## - కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి

## - ఎస్.ఐ.ఆర్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశం

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



తుపాను ప్రభావం వల్ల రానున్న మూడు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు చేసిన నేపథ్యంలో రైతులకు నష్టం వాటిల్లకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణా రెడ్డి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సోమవారం సబ్ కలెక్టర్లు, ఆర్డీఓ, తహసీల్దార్లతో సమీక్ష నిర్వహించారు. కొనుగోలు కేంద్రాలకు రైతులు తరలించిన వరి ధాన్యం నిల్వలతో పాటు ఆయా ప్రాంతాల్లో ఆరబెట్టిన పంట ధాన్యం వర్షానికి తడిసి నష్టపోకుండా రైతులకు టార్పాలిన్లను అందుబాటులో ఉంచాలని అన్నారు. తుపాను ప్రభావం గురించి రైతులకు తెలియజేస్తూ, అప్రమత్తం చేయాలని కలెక్టర్ సూచించారు. రానున్న మూడు రోజుల పాటు అవసరమైతే వరి కోతలు జరపకుండా రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని అన్నారు. కాగా, కొనుగోలు కేంద్రాల నుండి మిల్లులకు ధాన్యం పంపిన వెంటనే దిగుమతి చేసుకునేలా పర్యవేక్షణ జరపాలని, వెంటవెంటనే ట్రక్ షీట్లు తెప్పించుకుని ట్యాబ్ ఎంట్రీలు చేయించాలని ఆదేశించారు. కాగా, ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. ఎస్.ఐ.ఆర్ అమలు కోసం చేపడుతున్న కసరత్తు గురించి మండలాల వారీగా వివరాలను అడిగి తెలుసుకున్నారు. 2002 ఓటరు జాబితాతో 2025 ఓటరు జాబితాను జాగ్రత్తగా సరిచూసుకుని, ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్ణీత నమూనాలో వివరాలు రూపొందించాలని తహసీల్దార్లకు సూచించారు. తప్పిదాలకు తావు లేకుండా మ్యాపింగ్ పూర్తి చేయాలని అన్నారు. బీ ఎల్ ఓ సూపర్వైజర్లు ఒక్కో పోలింగ్ స్టేషన్ వారీగా బీ ఎల్ ఓలతో స్వీయ పర్యవేక్షణలో ఎస్.ఐ.ఆర్ ప్రక్రియను పకడ్బందీగా జరిపించాలని అన్నారు. నిర్దిష్ట గడువు లోపు దీనిని పూర్తి చేయాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, సబ్ కలెక్టర్లు వికాస్ మహతో, అభిగ్యాన్ మాల్వియ, కిరణ్మయి, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, ఆర్డీఓ రాజేంద్రకుమార్, బీ ఎల్ ఓ సూపర్వైజర్లు, బీ ఎల్ ఓ లు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు

# పాఠశాల గృహాల ప్రాంగణాలు పరిశుభ్రంగా ఉండాలి

## - సీనియర్ సివిల్ జడ్జి ఉదయ్ భాస్కర్ రావు

విద్యార్థినిల మానసిక ఆరోగ్యం బాగుండాలంటే పాఠశాలల,వసతి గృహల ప్రాంగణాలు పరిశుభ్రంగా ఉండాలని నిజామాబాద్ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఉదయ్ భాస్కర్ రావు అన్నారు. ఫుడ్ సేఫ్టీ అధికారిణిలు సునీత, నవిత లను వెంటబెట్టకు వెళ్లి నిజామాబాద్ నగరంలోని జండాగల్లీలో గల ప్రభుత్వ బాలికల పాఠశాలలు, వసతి గృహలను సోమవారం తనిఖీ చేశారు.తరగతి గదులు, హాస్టల్ గదులను పరిశీలించారు. పాఠశాల, హాస్టల్ ప్రాంగణాలు పరిశుభ్రంగా ఉండాలని ప్రధానోపాధ్యాయులతో పేర్కొన్నారు.హాస్టల్ లో, మధ్యాహ్నభోజనం విషయంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని వార్డన్లకు సూచించారు.మెస్ మెను ను తప్పనిసరిగా గోడలకు అతికించాలని తెలిపారు. హాస్టల్ లో గల వంట గదుల పరిశుభ్రతను చూశారు. ఆహార పదార్థల నిల్వ తీరును తెలుసుకుకుని పలు సూచనలు చేశారు. భోజనం తయారు చేసే విషయంలో అజాగ్రత్త వద్దని అన్నారు. పాఠశాల ల పరిసరాల శుభ్రత బాగుంటేనే విద్యార్థినిలు ఆరోగ్యంగా ఉండగలుగుతారని తెలిపారు. పరిసరాల శుభ్రత, భోజన నాణ్యత లే విద్యార్థినిల మానసిక ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయని అన్నారు.మానసికంగా ధృడంగా ఉంటేనే మనసును విద్యపై విద్యార్థినిలు కేంద్రీకరించగలుగుతారని అన్నారు. విద్యార్థినిల వసతి గృహలలో భద్రత బలీయంగా ఉండాలన్నారు. విద్యార్థినిలపై పాఠశాల, హాస్టల్ ప్రాంగణాల పరిశుభ్రత శరీర విద్య ఉపాధ్యాయుల పాత్ర చాలా ముఖ్యమని వెల్లడించారు. సూచనలు, హెచ్చరికలు పాఠశాలల, వసతి గృహల ప్రాంగణాలు, భోజనశాలల కలియ తిరిగి పరిశీలించిన జడ్జి ఉదయ్ భాస్కర్ రావు ఆహార పదార్తాల నిల్వ గదులు కొన్ని పరిశుభ్రంగా లేకపోవడం గమనించారు. కొన్ని నాణ్యతలేని ఆహార వస్తువులను జడ్జి ఆదేశాల మేరకు ఫుడ్ సేఫ్టీ అధికారిణిలు స్వాదీనం చేసుకున్నారు.ఆహారం వస్తువులపై నిల్వ పై ఒక చిన్న నిర్లక్ష్యం పెనుముప్పుగా మారుతుందని వార్డన్ లకు, భోజన తయారుదారులకు సూచించారు. అజాగ్రత పనికి రాదంటూ హెచ్చరించారు. ప్రధానోపాధ్యాయుడు సాయరెడ్డి,అస్మా జరీన్,న్యాయవాది ఆశ నారాయణ వెంట ఉన్నారు.

# ట్రాక్టర్ తో ఢీ కొట్టి చంపేస్తాం

## - విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ లను బెదిరించిన ట్రాక్టర్ డ్రైవర్లు

## - ముగ్గురిపై కేసు నమోదు

**సూర్య, నాగిరెడ్డిపేట్**



మా ట్రాక్టర్ ను ఎలా ఆపుతారు... మిమ్మల్ని ట్రాక్టర్ తో ఢీ కొట్టి చంపేస్తాం.. అంటూ పోలీస్ కానిస్టేబుళ్లను బెదిరించిన ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం సోమవారం తెల్లవారు జామున లింగంపేట్ మండలంలోని పర్మల్ల తాండాకు చెందిన రమావత్ సురేష్, రామావత్ లింబ్యా, శెట్పల్లి సంగారెడ్డి గ్రామానికి చెందిన సాయిలు, నాగిరెడ్డిపేట మండలంలోని పల్లెబోగుడ తాండకు చెందిన ధరావత్ సూర్య అనే నలుగురు వ్యక్తులు ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను బొల్లారం, జప్తి జాన్కంపల్లి గ్రామాల వైపు రవాణా చేస్తుండగా, పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులు ట్రాక్టర్ లను పట్టుకొని అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. ఇందులో పర్మల్ల తాండాకు చెందిన ఒక ట్రాక్టర్ విషయంలో ఏర్పడిన వివాదంలో పర్మల్ల తాండకు చెందిన ముగ్గురు అన్నదమ్ములైన రామవత్ లింబ్యా, రామవత్ రమేష్, రామవత్ పరమేష్ అనే వ్యక్తులు పెట్రోలింగ్ నిర్వహిస్తున్న కానిస్టేబుళ్ల సందీప్, గంగారాం లను దూషిస్తూ "మా ట్రాక్టర్‌ను ఎలా ఆపుతారు?" అంటూ కానిస్టేబుళ్ల పైకి వచ్చి, "ట్రాక్టర్‌తో ఢీ కొట్టి చంపేస్తాము" అని బెదిరించారన్నారు. ఈ మేరకు కానిస్టేబుళ్లను బెదిరించిన ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో కుంకుమార్చనలు

**–పెద్దసంఖ్యలో హాజరైన మహిళలు**

**సూర్యఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో శ్రీ రేణుక ఎల్లమ్మ జమదగ్ని చింతల పోచమ్మ ప్రతిష్టాపన కళ్యాణ మహోత్సవంలో భాగంగా ఇవాళ ఉదయం కుంకుమార్చన నిర్వహించగా మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై కుంకుమార్చన కార్యక్రమంలో పాల్గొన్నారు.శ్రీ మాత్రే నమహః అంటూ భక్తిశ్రద్ధలతో అమ్మ వారికి పూజలు నిర్వహించారు. ఇవాళ సాయంత్రం ఆలయంలో పుట్ట ధ్వని, గంగా బోనం, గుడి మహిళలు తదితర కార్యక్రమాలు నిర్వహించారని వేద పండితులు తెలిపారు.

## మంజీరా నీటిలో పడి యువకుడు మృతి

**సూర్య నిజాంసాగర్**

నిజాంసాగర్ మండల కేంద్రానికి సమీపంలోని పెద్ద పూల్ బ్రిడ్జి వద్ద మంజీరా నీటిలో ఆర్. రవి అనే యువ కుడి మృతదేహం తేలింది. మంజీరా నీటిలో మృత దేహం తేలిందని విషయం తెలుసు కున్న నిజాంసాగర్ ఎస్సై శివకు మార్ సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని ఒడ్డుకు చేర్పించి మృత దేహాన్ని పరిశీలించారు. ఎస్సై శివకుమార్ తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి మృతుడు మండల కేంద్రంలోని బంజపల్లి గ్రామానికి చెందిన ఆర్.రవి(36) గా గుర్తించడం జరిగింది అన్నారు.

## మునిసిపల్ కార్మికురాలు మృతి

**సూర్య బోధన్**



బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద సోమవారం తెల్లవారుజామున ఆర్‌టిసి బస్సు ఢీకొనడంతో మునిసిపల్ కార్మికురాలు నాగమణికి తీవ్ర గాయాల్కైన విషయం తెలిసిందే. కాగా ప్రమాదం జరగగానే స్థానికులు, తోటివారు వెంటనే స్పందించి ఆమెను బోధన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడినుంచి మెరుగైన వైద్యం కోసం నాగమణిని నిజామాబాద్ జిల్లా ప్రభుత్వ దవాఖానాకు తరలించగా అప్పటికే ప్రాణాలు విడిచింది.

## విద్యార్థులు మనోనిబ్బరంగా ఉండాలి

- కామారెడ్డి పోలీస్ శాఖ
- వశిష్ట విద్యా సంస్థల్లో అవగాహన సదస్సు

**సూర్య రాజంపేట**



విద్యార్థులు మనోనిబ్బరంగా ఉండాలి అని కామారెడ్డి పోలీస్ శాఖ వారు వివరించారు.పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా కామారెడ్డి జిల్లా పోలీస్ కళాబృందం వశిష్ట జూనియర్,డిగ్రీ & పీజీ కళాశాలలోపాటలు, మాటల ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ అవగాహన కార్యక్రమంలో భాగంగా పోలీస్ శాఖ మాట్లాడుతూ అబ్బాయిల విషయంలో అమ్మాయిలు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కొన్న షీ టీంకు వెంటనే ఫోన్ చేయాలని, బాలబాలికల చట్టాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కళాశాల బృందం ఇన్చార్జి హెడ్ కానిస్టేబుల్ రామంచ తిరుపతి, యు.శేష రావ, షీ టీం సభ్యులు, డబ్ల్యు. పి.సి సౌజన్య,పి.సి.స భూమయ్య,వశిష్ట జూనియర్ కాలేజ్ యాజమాన్యం, ప్రిన్సిపల్,అధ్యాపక బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్ల పట్టివేత

**- నలుగురిపై కేసు నమోదు**

**సూర్య, నాగిరెడ్డి పేట్**




అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలి స్తున్న 4 ట్రాక్టర్లను పట్టుకుని కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం లింగంపేట్ మండలంలోని పర్మల్ల తాండా నుండి నాగిరెడ్డిపేట్ మండలంలోని బొల్లారం జప్తి జాన్కంపల్లి వైపు సోమవారం తెల్లవారుజామున ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తున్న పర్మల్లా తండాకు చెందిన రమావత్ సురేష్, రామావత్ లింబ్యా, పల్లె బొగుడ తాండకు చెందిన ధరావత్ సూర్య, శెట్పల్లి సంగారెడ్డి కి చెందిన సాయిలు అనే వ్యక్తులు అక్రమంగా ఇసుకను ట్రాక్టర్ల ద్వారా బొల్లారం, జాన్కంపల్లి గ్రామాల వైప తరలిస్తున్నారు. ఇసుకను తరలిస్తున్న 4 ట్రాక్టర్లను పట్టుకొని వారిపై కేసునమోదు చేసినట్లు ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపారు.ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## 30న అయ్యప్ప అన్న ప్రసాద సేవా సమితి సమావేశం

**సూర్య- బిక్కనూర్**

మండల కేంద్రంలోని స్థానిక అయ్యప్ప అన్న ప్రసాద సేవ సమితి సమావేశం ఈనెల 30వ తేదీన ఏర్పాటు చేస్తున్నట్లు అయ్య ప్ప సేవా సమితి అధ్యక్షులు వెంక ట సుబ్బారావు తెలిపారు. సోమ వారం అయ్యప్ప ఆలయ ప్రాంగ ణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అయ్యప్ప అన్న ప్రసాద సేవా సమితి ద్వారా పలువురు భక్తులు తీసుకున్న డబ్బులు చెల్లించాలని సూచించారు. ఉదయం 10 గంటలకు జరిగే సమావేశానికి సేవాసమితి సభ్యులు సకాలంలో హాజరుకావాలని ఆయన కోరారు. వచ్చేట ప్పుడు డబ్బులు తీసుకుని రావాలని చెప్పారు. కార్యక్రమంలో సేవాసమితి ఉపాధ్యక్షులు శ్రీనివాసరెడ్డి కోశాధికారి ఆనంద్ కుమార్ ఉన్నారు.